REGD. NO. A. 18

విడిప్రతి 0.20 న. పై.

26–4–63 శుక్రవారం

జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 17

# ముఖ్యమంత్రి–వదంతులు

## ఉపఎన్నికలవిజయం–సంజీవయ్యా కాంగ్రెసుకు, సంజీవరెడ్డి ప్రభుత్వానికి విజయాలు

### కాంగ్రెస్‌సంస్థల ఎన్నికల కార్యక్రమం పునర్నిర్ణయం

ఈసారి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి నాయకత్వంలో ఎక్కడో ఏమిటో బలహీనత కనిపిస్తుంది. గత పర్యాయం కంటే ఈ దఫా వారి నాయకత్వం మరింత పటిష్టంగా, వారి ప్రభుత్వం మరింత కట్టుదిట్టంగా వుంటుందని వూహించారు. కాని ఆవూహ అవాస్తవికమే అయినట్లుంది.

శ్రీ సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండబోవడంలేదని, వారు గవర్నరుగా పోతారని, కేంద్రంలో మంత్రిగా పనిచేస్తారని వదంతులు రావడం, అవి పుత్తవిరిడం జరుగుతున్నది. ఈ వదంతుల పరంపరలోనిదే; వారు కేంద్రానికి ఆహ్వానించ బడినారని, శ్రీ కె. సి. రెడ్డి స్థానంలో మంత్రి కాబోతారనే; తాజావదంతి. ఇది హైదరాబాదులోనే పుట్టింది; జిల్లాలకు వ్యాపించింది. దీనికి ఢిల్లీలో ఏమాత్రం ఆధారం దొరకడంలేదు.

శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వం ఈసారి ఈ విధంగా అనిశ్చితం గావడానికి కారణం – విషయజ్ఞులు వూహించడాన్నిబట్టి – వారికి హైదరాబాదులో సంపూర్ణ బలం తక్కువైనది; ఢిల్లీలో హైకమాండు ఆదరం లోపించడంగానే కనబడుతుంది. అగ్రనాయకుల అభిమానానికి శ్రీ సంజీవరెడ్డిగారు దూరమైనారనుటకు వారి వుప

**మా రాజకీయ పరిశీలకుడు**

న్యాసాలలోనే పూర్తి ఆధారం దొరుకుతుంది. మానసికంగా శ్రీ సంజీవరెడ్డిగారిలో ఈ అనుకూలత స్పష్టంగా గోచరిస్తుంది. దాని పర్యవసానంగానే ఈవదంతులు!

ఈ వదంతులన్నీ కేవలం కల్పితాలేనా? అంటే, కాదు అని చెప్పడానికి ఆధారాలులేవు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఢిల్లీలో అభిమానపాత్రుడు కావడం; మాజీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి అయిన శ్రీ సంజీవరెడ్డి ఏ. ఐ. సి. సి. కి గాని, కేంద్రంలో ప్రభుత్వస్థాయిలో జరిగిన ఒకటి రెండు సమావేశాలకుగాని హాజరు కాకపోవడం; శ్రీ సంజీవయ్య పలుసార్లు ఆంధ్రజిల్లాలకు వచ్చిపోతుండడం; వారికి శ్రీ కొత్త రఘురామయ్య తోడుగావడం; రాష్ట్రవ్యవహారాలన్నీ ఢిల్లీలో తారుమారవుతుండడం; తొలిసారిగా శాసనసభ కాంగ్రెస్‌పార్టీలో శ్రీ సంజీవయ్య అనుయాయులనుకునేవారు శ్రీ సంజీవరెడ్డికి వ్యతిరేకంగా బయటపడడం; దాదాపు 30 మంది శాసనసభ్యులపై పలుకుబడిగల రివిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి–దినపత్రికల వార్తల ప్రకారం – సంజీవయ్యతో 'రహస్య మంతనాలు' జరపడం–ఇవన్నీ, ఆధారాలున్నా లేకపోయినా, వూహాగానాలకు అవకాశం కల్పిస్తున్న అంశాలు.



మంచినీళ్లకొరకు మంచుముక్కలను కరిగించుకుంటున్న ఉత్తరసరిహద్దులోని భారతసైనికులు

ఇవేగాక ఇటీవల శ్రీ పి. సి. సుబ్బారెడ్డి, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారలు ఢిల్లీకి పోయినప్పుడు ఒకరికి తెలియకుండా ఒకరు సంజీవయ్యను కలుసుకోవడంగూడా ఈ వూహాలకు మరొక బలమైన కారణంగా కనుపిస్తుంది. కాని, ఆంధ్రమంత్రులు, ఢిల్లీలోవున్న అంధ్యులైన కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి మర్యాద కొరకు చూచివుండకూడదా? లేక శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు కృష్ణ గోదావరి నదీజలాల విషయంలో వారి సహకార సానుభూతుల కొరకు శ్రీ సంజీవయ్యను కలుసుకొని వుండకూడదా? అని రాజకీయజ్ఞుల ప్రశ్న. కాని, వారి సమావేశాలకు అంతకంటే బలమైన, గూఢమైన కారణాలుండి తీరాలని వూహించడం జరుగుతున్నది. శ్రీ సంజీవయ్య–శ్రీ పి. సి. సుబ్బారెడ్డి మధ్యవుండిన సంబంధాలనుబట్టి ఇది నిజమే మోననుకొనేవారు గూడా లేకపోలేదు. ఈ మంత్రులిరువురు రాష్ట్రంలో

—కొరవ 7 వ పేజీలో

పబ్లిక్ అకౌంట్సు కమిటీ నివేదికాంశం

# ప్రభుత్వ పశుక్షేత్రాలలో దుబారా, దుర్వ్యయం

(మా హైదరాబాదు విలేఖరి)

తెలంగాణాలోని హనుమంతవాక పాడి క్షేత్రంలోనూ, గుంటూరుజిల్లాలోని లాం ఫారమ్‌లోను జరిగిన దుబారా, దుర్వ్యయాలు ప్రభుత్వదృష్టికి వెల్లడినాయి. ఐతే యీ వ్యయమంతా ఆరు, అయిదు యేళ్ళక్రితం జరిగిందే! అయినా ప్రభుత్వ గమనం కాలేనందుకును మించిన మంద గమనంకాబట్టి, యీనాటికైనా కండ్లు తెరచి, బాధ్యులైనవారిపై చర్య తీసుకుంటారో లేక యింకా యీ విషయంలో మరెంత జాప్యం జరుగుతుందో చూడవలసివుంటుంది.

లాము ఫారంలో 1957 జూలైలో 25 పశువులు పనికిరానివిగా ఫారం అధికారులు తేల్చి, వాటిని విక్రయించేందుకు పై అధికార్ల అనుమతికి వ్రాశారు. ఆతర్వాత 1958 ఫిబ్రవరిలో పశుపోషణశాఖ డిప్యూటీ డైరెక్టరు ఆ ఫారం సందర్శించారు. కాని పనికిరాని పశువుల అమ్మివేతకు అనుమతి మాత్రం యివ్వలేదు. తిరిగి ఆ డిప్యూటీ డైరెక్టరుగారే, ఏనిమిది నెలలతర్వాత రెండవసారి అక్కడకువెళ్లి, పనికిరాని ఆ పశువుల విక్రయానికి ఉత్తర్వులు యిచ్చారు.

ఈలోగా రెండుపశువులు యమలోకా

—కొరవ 12 వ పేజీలో

**పొదుపులోనే మీ భద్రత మీ దేశ భద్రత కూడా**


## ప్రకటన

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారు

తమ డిపాజిట్ రేట్లను

1–4–63 నుండి ఈ క్రింది విధముగా సవరించియున్నారు.

| | |
|---|---|
| సేవింగ్సు బ్యాంకు అకౌంట్లు | సాలుకు 3 % |
| సేవింగ్సు బ్యాంక్ డిపాజిట్ అకౌంట్లు | సాలుకు 3¼% |
| ఫిక్సెడ్ డిపాజిట్లు — ఆరు నెలలకు | సాలుకు 3¾% |
| ఫిక్సెడ్ డిపాజిట్లు — పన్నెండు నెలలకు | సాలుకు 4 % |
| ఫిక్సెడ్ డిపాజిట్లు — ఇరవై నాలుగు లేదా ముప్పదిఆరు నెలలకు | సాలుకు 4¼% |

కాల్ డిపాజిట్లు - యితర స్వల్పకాలిక డిపాజిట్లు గూడా సరసమయిన రేట్లకు అంగీకరింపబడును.

దేశవ్యాప్తంగా వ్యాపించియున్న 1000-కి మించిన ఆఫీసులతో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా దేశానికి సేవ చేస్తున్నది.

మీ డిపాజిట్ అవసరములు చిన్నవైనా - పెద్దవైనా మీ సమీపములో నున్న స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియావారు మీ డిపాజిట్ అవసరములను తీర్చుటకు మిమ్ములను ఆహ్వానించుచున్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భారతదేశములోకెల్ల ప్రముఖ బ్యాంకు.

## ఇదీ లోకవృత్తం
లోకసంచారి

★ ఈజిప్టు-సిరియా-ఇరాక్ సీమల సమాఖ్య

★ లండన్‌లో జరిగిన చిత్రమైన నేరం!

★ ఇండొనీషియా - భారత తాటస్థ్యాలపై అమెరికా ముఖ్యుడు హెరిప-ణ

★ చైనాపాత్ర-మన కమ్యూనిస్టుల ఖండన

ఈ పంక్తులు వ్రాయటం ఆరంభించే సరికి జోర్డాన్ ప్రభుత్వం పడిపోయింది. ఇది అరబ్బీ ఫెడరేషన్ ప్రభావమా? ఇప్పటికి అందిన కొలదివృత్తాంతాన్నిబట్టి, ఈ ఖావమే ధృవపడుతున్నది.

ఈజిప్టు - సిరియా - ఇరాక్ సీమల సంయుక్తసమాఖ్య (అరబ్బీ ఫెడరేషన్) నిర్మాణం ఆనందదాయకమని జోర్డాన్ ప్రభుత్వంపల్కింది. కాని, ఆక్ట్రీ నిర్మాణంలోకి జోర్డాన్‌సీమను త్రోయడానికి పుల్బాహంగా కృషిజరగలేదనే ఫిర్యాదు ప్రభుత్వపతనానికి కారణమని అంటున్నారు.

అరబ్బీ ఫెడరేషన్‌లో చేరిపోవడానికి యెమెన్ సైతం సిద్ధంగావున్నట్లు మక్తి ప్రకటించబడినది. అల్జీరియా ఆ తర్వాత కలిసివస్తుంది. ఈ సీమల హర్ష నాదములు మిన్నుముట్టినవి.

ఫెడరేషన్ అధ్యక్షుడుగా ఈజిప్టు నియంత నాజర్‌వుంటారు; ప్రధానమంత్రి సిరియా వాసి; స్పీకర్ ఇరాక్‌వాసి. ఇదీ పథకం. విశేషమే ఈ ఫెడరేషన్ ఆవరణంలో వుంటుంది. సిరియా, ఇరాక్‌సీమలలో ముఖ్యమైన బాత్‌సోషలిస్టుపార్టీలకు పీఠపక్షభావం నచ్చలేదుగాని ఐక్యతకోసం అవి తమపట్టు వీడినవి.

ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ముగ్గురుంటారు; ఒక్కొక్కసీమకు ఒక్కొక్కరు. రాజకీయ, మిలిటరీ నేతృత్వం ఫెడరేషను కంతటికీ ఏకంగా వుంటుంది. ఆర్థిక ప్రణాళికా విధానం, సంస్కృతి విధానం, సమాచార శాఖలన్నీ ఏకంగా నడుస్తవి. విదేశాంగనీతి ఫెడరేషన్ కంతటికీ సమైక్యంగా వుంటుంది.

ఫెడరేషన్ మంత్రిమండలి సూచనపై ఐక్య శాసనసభ సుప్రీంకోర్టు న్యాయమూర్తులను స్థిరీకరిస్తుంది.

ఈ పథకంలో నాజర్ విజృంభణ ఒకందుకు పాశ్చాత్యులకు సంతోషం. నాజర్ ఎర్రటివారికి ప్రబల విరోధి. ఇంకొకందుకు వారికి కొంత చింత కలగవచ్చును. తమకు సన్నిహితమైన జోర్డాన్, సౌదీ అరేబియా రాజ్యాలలో గందరగోళం రేగితే? జోర్డాన్‌లో గొడవ ప్రారంభమయింది గదా!

ఇంతేగాక, ఇజ్రాయిల్ భవితవ్యానికి ఈ ఫెడరేషన్ వికాసం అడ్డురాకూడదు. అమెరికా ఆమాట స్పష్టంగా చెప్పింది.

ఈ ఫెడరేషన్ ప్రభావం ఖండాంతరానకూడా పడినది. తూర్పు ఆఫ్రికాకు చెందిన టాంగన్యీకా నాయకుడు జూలియస్ ఉంయెరెరే ఏప్రిల్ 17న ఒక ప్రకటన గావించెను. దానిని యుగొస్లావియా వార్తాసంస్థ వెల్లడించినది. దాని సారాంశమిది: 'ఆఫ్రికా కంతటికీ ఒక సంస్థ నిర్మాణం కావలెను. వేర్వేరు ఆఫ్రికా రాజ్యాలు తమ సార్వభౌమాధికారాన్ని (సర్వస్వతంత్ర ప్రతిపత్తిని) కొంతభాగం దానికి అప్పజెప్పవలెను. ఈ రాజ్యాలన్నింటిపక్షాన ఆసంస్థ విదేశాంగ వ్యవహారాలను, రక్షణను, పెద్ద ఆర్థిక పథకాలను, వాణిజ్యనీతిని నడుపవలెను. ఆఫ్రికాలోని రాజ్యాల యిప్పటి హద్దుల ప్రాముఖ్యం పోవలెను; ఒక పెద్ద ప్రాంతంలో అవి చిన్న పరిపాలక భాగాలుగా వుండవలెను.'

యూరప్‌లో పేర్పడిన ఉమ్మడి బజారు దేశాలకూటమికూడా ఈదారి ఐక్యపడినదే కాని సామకంలో పుడకలాగా ప్రెంచి నియంత పచ్చి అందర్నీ కదుపెట్టినాడు. ఐతే యిది తాత్కాలికమైన దృశ్యమే.

కడకు ఆసియాలోని అరబ్బీలోకం, దానికి ప్రక్కనగల ఆఫ్రికా ఖండం, అవల యూరప్‌ఖండం అనేక రాజ్యాల కలయికకోరటనే అనుసరించబోతున్నవి. ఈ కలయికలకు దారిలో అడ్డంకులనేకం వున్నా, అవి

—కొరకు 12-వ పేజీలో



చైనాచే విడుదల గావింపబడిన మొదటిజట్టు భారతసైనికులలో కొందరు మన భూభాగంలోనికి అడుగుపెట్టగానే భక్తిగౌరవాలతో మాతృభూమికి వందనమాచరిస్తుండటం పైచిత్రంలో చూడవచ్చు. మనసైనికుల దేశభక్తి ఎంత మహోన్నతమైనదో ఈదృశ్యం చాటుతుంది.

# భారతదేశపు 'రేపల్లె' పంజాబ్
## ఒక్క గేదెవల్ల 20 వేల నికర లాభం



పస్తులులేని పంజాబు
- 4 -
శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య

పంజాబు రాష్ట్రము నిరుపమానమైన పాడిపంటలతో నిరంతరం తులతూగుతుంటుంది. కర్నాల్‌జిల్లా ప్రభుత్వ పశుసంవర్ధనశాల 8 వేల ఎకరాల కమతంలో నిర్మించబడినది. ఈ 'ఫారం'వల్ల నష్టమా? లాభమా? లేక ఆయవ్యయాలకు సరిపోతుందా? అన్న ప్రశ్నకు విదేశవిజ్ఞాన పరిచితుడగు మేనేజరు ఈవిధంగా జవాబు చెప్పినాడు.

"ఇక్కడ జత్తల అభివృద్ధికే హెచ్చుగా పాటుపడుతున్నాము. ప్రతి గేదెకు జమ ఖర్చు వ్రాస్తుంటాము. చరిత్రగూడ తాతతండ్రులనుండి చేర్చి వ్రాస్తాము. మంచి ఆణ్యముగల పశువులను వేరుపరచడానికై ఈ గేదెను చూడండి, ఇది దినానికి 25 శేర్ల పాలు యిస్తుంది. ఇంతవరకు దీనికైన మేతఖర్చు 5 వేలు, వచ్చినటి పాలవల్ల 20 వేలు, దూడలవల్ల 5 వేలు, నికర లాభం 20,000 రూపాయలు."

కర్నాల్ ఫారంలో 350 పాడిపశువులు 200 కోడెదూడలు, 50 ఆబోతులు, 400 చిన్నదూడలు-వేయిపశువులున్నవి. 1500 ఎకరాలలో పిల్లిపెసర వగైరా మేతమైర్లు పెడతారు. ఇక లారీలకు, ట్రాక్టర్లకు, భవనాలకు కొదువలేదు. ఈ ఫారంలో పేరువడ్డ బలిష్ఠమైన హరియానా ఎద్దులు, ఏనుగులవలె ఎదిగిన కాంగయం ఆవులు, వాణ్యానికి నొరకు ప్రసిద్ధికెక్కిన ఒంగోలు ఎద్దులు, సాహివాల్ ఆవులు, సింధీలు, హాపూర్ పశువులు మొదలగు మిగతరకములుకూడ కలవు. ఇండియాలోని అన్నిరాష్ట్రాలకు ఇక్కడనుంచే పశుగణపువారు రాష్ట్రప్రభుత్వాల సిఫారసులపైన ఎగుమతి అగుచుండును. చెందు కొనవరకు 6 లేక 6½ అడుగుల ఎత్తు వున్న పులే ఎక్కువ. పొడుచుకోకుండడానికి, బలం హెచ్చుటకు పశువుల కొమ్ములను తరచు కోసివేస్తుంటారు.

కర్నాల్ ఫారంలో యంత్రాలతో పాలు పిండుతారు. పాలు చేపడానికి దూడలు అవసరంలేదు. పుట్టిన దూడలను పుట్టగానే తల్లులనుండి వేరు చేస్తారు. మొదటినుండి చేపతమనేదే వుండదు. గొట్టాలతో నాలుకల్రకింద బ్రెష్పు పెట్టి గిలిగింతలుపెట్టి దూడలను త్రాగిస్తారు. పొడుగులు 2 అడుగుల ఎత్తు 2 అడుగుల లావు వుంటాయి. పొదుగులకు తగిలించబడ్డ రబ్బరుగొట్టాలు మనం చేతులతో పిండినపుడు పైకి క్రిందికి లాగినట్లు విద్యుచ్ఛక్తివల్ల నడుస్తుంటాయి. రబ్బరుగొట్టాల కొనలు పరిశుభ్రమైన గ్లాసుపాత్రలలోకి దిగేటప్పుడు పాటి కొలతకూడ కనిపిస్తుంటుంది. శక్తికిమించిన పాలను అతిగా పిండినందువల్ల కలిగే బాధ ఇందువల్ల తప్పిపోతుంది.

కర్నాలుజిల్లా భారతవీరుడు, ఉదాత్తగుణవంతుడు, మహారథుడు అయిన కర్ణుని రాజ్యమైనందున ఆ పేరు కలిసి

—కొరకు 11 వ పేజీలో


HUNTERS OF THE FASHION!



Rayavarapu Sankariah & Sons,
CLOTH MERCHANTS
TRUNK ROAD (Tel : 138) NELLORE.
SIRS : RATES ARE FIXED

## నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

### "స్టే"తో గూడ్లూరు ఎన్నిక ఆగిపోయింది.

అనుకున్నట్లే జరిగింది. ఆఖరు క్షణములో (20 తేది ఉదయం) వచ్చిన ప్రభుత్వ 'స్టే' ఉత్తరువుతో ఎన్నిక ఆగిపోయింది.

శాసనసభ్యులైన కారణంగా గుడ్లూరు సమితి సభ్యులైన తనకు, శ్రీ దాగంటి రోశయ్యనాయుడు గారలకు మీటింగు నోటీసులు అందలేదని; ఆ సమితికి తమలో ఎవరు సభ్యులో నిర్ధారణ కాలేదని, కావున ఎన్నిక నిలుపవలసిందిగా శ్రీ ఎవి. చెంచురామానాయుడు పెట్టుకున్న దరఖాస్తుపై, ప్రభుత్వం స్టే యిచ్చినట్లు తెలుస్తున్నది.

రంగరాజు స్వాధీనంలో వుండిన సభ్యులందరూ చిమిడ్తిపాడులోనే వున్నారని తెలుస్తున్నది. ఈ ఎన్నికకు సంబంధించి, చిన్నరాశ పలెనే, మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు శ్రీ రామకృష్ణారెడ్డి వల్ల సానుభూతి కలిగివుంటే, జిల్లా కాంగ్రెస్, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రంగరాజును సమర్థిస్తున్నారట. అంటే జిల్లా కాంగ్రెస్ వారు కాంగ్రెస్ ప్రత్యర్థిని బలపరుస్తున్నారన్నమాట. శ్రీ చెంచురామానాయుడుగారి మీద విరోధం సాధించడమే వీరి ఆపాత్రకు కారణమంటున్నారు. అట్లయినా, శ్రీ రామకృష్ణారెడ్డి కేవలం చెంచురామానాయుడుగారి మనిషిగాదే! ఇరువురికీ ముఖ్యుడుగా వుంటూ ఇరువురిని కలుపుటకు ప్రయత్నించిన వ్యక్తి. ఏమైనా ఇటువంటి విచిత్రమైన, విపరీతమైన రాజకీయాలు మనజిల్లాలో తప్ప ఎక్కడా వుండవు.

### రాపూరు సమితి ఎన్నిక

శ్రీ మలిరెడ్డి ఆదినారాయణరెడ్డిగారు అధ్యక్షుడుగా, బాగలం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వెంకట్రాజు ఉపాధ్యక్షుడుగా 22 తేది ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

అర్హుల సభ్యులకో అప్షనుకు మాత్రం పోటీ జరిగింది. అర్హులు శ్రీ వి. సి. వర్గీయులే ఎన్నికైనారు. ఎన్నికైన సభ్యుల పేర్లు:— కట్టా పిచ్చమ్మ (19), కలిమిలి సుబ్బలక్ష్మమ్మ (18), పోతురాజుల లింగయ్య (20), కదిరి చిన పెంచలయ్య (19), వీటూరు కృష్ణారెడ్డి (21), అన్నమేటి వెంకటసుబ్బయ్య (17). బ్రాకెట్లలోని సంఖ్య వారికి వచ్చిన ఓట్లు. ఆ సమితిలో మొత్తం ఓటర్ల సంఖ్య 29.

స్వతంత్రపార్టీ తరఫున పోటీచేసిన అర్హులలో అధ్యక్షఅభ్యర్థి అనుకున్న రావిళ్ల మస్తానానాయుడికి 11 ఓట్లు వచ్చినవి. వీరికి వుండినట్లు 10 మాత్రమే. కాని వీరికి స్థానిక కాంగ్రెస్ ముఖ్యుని ఓటు ఒకటి అదనంగా వచ్చిందంటారు.

చిన్న పాముసైనా పెద్ద కట్టెతోకొట్ట వలెననికాబోలు, ఇంత బలంగల ఈసమితి ఎన్నిక సందర్భంలోగూడా శ్రీయుతులు ఆనం సంజీవరెడ్డి, ఆనం వెంకురెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, అల్లం కృష్ణయ్య ప్రభృతి బలగమంతా ఆరోజు అచ్చటకేమకాంవేశారు.

## పెన్నలో కాంపౌండరు శవం!

నెల్లూరు ఉప్మాదానాహోటలు డాక్టరు యం. వి. గోపాలాచారివద్ద ఏడేండ్లుగా కాంపౌండరుగా వుంటుండిన 21 ఏండ్ల యువకుడు కూరపాటి శ్రీరామరాజు శవం 25 తేది సాయంకాలం పెన్నరైల్వేబ్రిడ్జిక్రింద నీటిలో తేలిందని; పోలీసువారు స్వాధీనం చేసికొని, ఆ రోజు పోస్టుమార్టెమ్ జరిపించిందని తెలుస్తున్నది. ఈ చావుకుకారణం తెలియుటలేదు.

ఈ శ్రీ రామరాజు మధ్యాహ్నం పూట మాత్రం ఇంట్లో భోజనం చేసేవాడని; ఆ ప్రకారమే మంగళవారం మధ్యాహ్నం భోజనంచేసి పోయాడని, ఆ సాయంకాలంగూడా అతని కొల్లాయిపోయి అతనినడిగి మందు తెర్పించదని; కానిబుధవారం మామూలుగా భోజనానికిరాలేదని;3 గంటల వరకు చూచితాను డాక్టరుఇంటికిపోయి అడుగగా అంతకుముందురోజు రాత్రే జీతంయిచ్చి పంపివేశామని చెప్పారని శ్రీ రామరాజు తల్లి మా ప్రతినిధితోచెప్పింది. తనకొడుకు హత్యకు గురియైవుంటాడని ఏడుస్తున్నది.

### గూడూరువద్ద రైలుక్రిందచావు

గూడూరు మనుబోలు మధ్య కండ్లేరు బ్రిడ్జివద్ద రైల్వేలైనును దాటుతూ దర్శిగుంట రామయ్య (చెర్లోపల్లి) అను 20 సంవత్సరాల హరిజన యువకుడు 25 తేది ప్రమాదవశాత్తు గూడ్సు రైలు క్రిందపడి దుర్మరణం పాలయ్యాడట. —మా. గూ. వి.



కవిత్రయ జయంతులలో తిక్కన జయంతికి అధ్యక్షతవహించిన శ్రీ జి. నాగేంద్రశర్మ (ఎడమ), డాక్టరు దివాకర్ల వెంకటావధాని (కుడివైపు) వుపన్యసిస్తున్నారు. వీరి యిరువురిమధ్య కూర్చున్నవారు శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి. కూర్చున్న వారిలో చివరివారు సన్మానప్రదాత శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు. (ఫోటో ఎతిరాజ్)

## చక్కెర వీశ రూ 4 లు!

### 1, 2 తేదులలో సరఫరాఅయ్యే అవకాశం: గూడూరులో 10 బస్తాలు పట్టుబడినవి

నెల్లూరు టవునులో గత వారంరోజులుగా చక్కెర కఱవుతో ప్రజలు కటకట పడిపోతున్నారు. హోల్‌సేల్ వ్యాపారుల వద్ద స్టాకులేదు. చిల్లర వ్యాపారులు చీకటిలో అక్కడక్కడ విక్రయిస్తున్నారుగాని, ధర, నిన్న (25 తేది) వీశ రూ 4-00 వరకు పోయింది. అదిగూడా అన్నిచోట్ల దొరుకుటలేదు. కొన్ని చోట్ల ఖండసారి చక్కెర విక్రయింపబడుతున్నట్లు తెలుస్తున్నది.

టవునులోని హోటళ్లు స్వీట్సు మానివేసినవి. పరిస్థితి ఈవిధంగానేవుంటే అసలు హోటళ్ళే మూసివేయవలసివస్తుందని హోటళ్ళ అసోసియేషను ఒక తీర్మానంలో హెచ్చరించింది.

నెల్లూరు టవునులోవున్న ముగ్గురు హోల్‌సేల్ వ్యాపారులకు నెలకు దాదాపు 7 వేల బస్తాల చక్కెర వస్తుంది. ఒక్క నెల్లూరుటవునుకే నెలకు వెయ్యిబస్తాలకు పైగా కావాలట. అటువంటప్పుడు వక్షం రోజులుగా సరఫరాలేకుంటే పరిస్థితి ఏఢంగా వుంటుందో వూహించుకోవచ్చు.

చక్కెర విడుదలకు సంబంధించి నిన్ననేడు హోల్‌సేల్ వ్యాపారులనియామకం జరుగుతున్నట్లున్నది. కలెక్టరుచే నియమింపబడిన ఈ వ్యాపారులు మిల్లులనుండి చక్కెర దిగుమతి చేసికొని, సరఫరాచేయవలసి వుంటుంది. మే 1, 2 తేదులలో చక్కెర రావచ్చునని తెలుస్తున్నది. అంతవరకు యీ బాధ తప్పదు.

### గూడూరులో 10 బస్తాలు స్వాధీనం

గూడూరులో వీశ రూ1-75 వున్న చక్కెర 25 తేది రూ 4-00 లు అమ్మింది. అంటే 100 కిలోగ్రాముల బస్తా రూ 216 అన్నమాట. కొందరు తిరుపతి ప్రాంతంనుండి చక్కెరతెచ్చి అమ్ముతున్నట్లు తెలుస్తున్నది.

తాసిల్దారు శ్రీ డి. రంగయ్యగారు, రివిన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. నారాయణ, గ్రామమునసబు శ్రీ సిద్దారెడ్డి బాలకృష్ణారెడ్డి గార్లతో పోయి, వైశ్యకళ్యాణ మంటపం స్టోరురూమునుండి 25 తేది సాయంత్రం 10 బస్తాల చక్కెర స్వాధీనంచేసికొన్నారు. ఈ చక్కెర స్వంతదారు ఎవరైంది తెలియలేదు. —మా. గూ.వి.

### కావలిలో వీశ రూ 3 లు

గత మూడు నాలుగు రోజులుగా చక్కెర దొరుకుటయేలేదు. ఎప్పుడైనా దొరకినా వీశ రూ 3-00 లు వున్నది. రోగులు, బిడ్డలు, కాఫీకి అలవాటుపడినవారు అల్లాడిపోతున్నారు. —కా. వి.


బెనారస్ ★ బెంగుళూరు

కొళ్లెగాల్ సిల్కు చీరెలు

అన్నిరకముల వస్త్రములు వున్నవి.

దయచేసిరండి

# లక్ష్మీ శిల్కు ప్యాలెస్

చిన్నబజారు (టెలిఫోన్ : 226) నెల్లూరు

FIXED RATE

